# మలి సంధ్య

**- రమేష్‌రాయ్**

సం: 1962

భారత్-చైనా యుద్ధం.

సరిహద్దు ప్రాంతం

చెట్లు కదలటంలేదు.

సూర్యుడు కన్పించటంలేదు.

కారుమబ్బులు పోవటంలేదు.

మంచు శిఖరాలు మౌనంగా చూస్తున్నాయి.

సైప్రస్ వృక్షాలు భావరహితంగా నిలబడ్డాయి.

చెల్లాచెదురుగా...

ఆర్మీటోపీలు,

దుస్తుల పీలికలు,

ఒకరిమీదొకరు అడ్డదిడ్డంగా పడున్న మనుషులు!

ఊహు, కాదు.

పడేసిన శవాలు శ..వా..లు! సైనిక శవాలు!

వాటి ప్రక్కగా గడ్డకట్టిన రక్తపు చుక్కలు!

నేను ఆ శవాలమధ్యే ఓ శవం ప్రక్కనే కూర్చున్నాను. నన్నయినా ఇంకో పదినిముషాలకంటే ఎక్కువసేపు ఉండనీయరు. ఈ శవం ఎంత నా స్నేహితుడైనా సరే!

ఎందుకంటే, నేను కూడా యుద్ధంలోకి దూకాలి కదా!

ఒకవేళ అక్కడ నేను కూడా మరణిస్తే అప్పుడొస్తుంది- అవకాశం! ఈ స్నేహితుడి దగ్గరుండే అవకాశం! ఇంకప్పుడు ఎవరేమనరు.

నాకేడుపు రావడంలేదు.

మిత్రుడి శవం భీతిగొల్పటంలేదు.

చలి అస్సలే తెలియటంలేదు.

కాని,

ఏదోలా ఉంది. అస్పష్టంగా! భయం కాదు. విరక్తీ కాదు. వైరాగ్యమూ కాదు. కాని, ఏదో...!

మిత్రున్నే చూస్తున్నాను. విడిచేసిన చొక్కాలా ఉన్నాడు!

మళ్ళీ రాడిక! కలవడిక! భుజమ్మీద చేతులేయడు! నవ్వుతూ కరచాలనం చేయడు!

నా అనుమతి తీసుకోకుండానే వీడ్కోలిచ్చాడు. నిర్దయగా!

నా ప్రక్కన...

ఎవరో తోటి సైనికులు వచ్చినట్టున్నారు. చూడాలనైనా అన్పించటంలేదు. వెనకనుంచి ఎవరిదో చేయి ముందుకొచ్చింది. ఆ చేతిలో కవరుంది. పోస్టు కవరు!

అందుకుంటూ ఆ వ్యక్తి మొహంలోకి చూశాను.

అతను నిశ్శబ్దంగా తలొంచుకున్నాడు.

చిరునామా మీద నా మిత్రుడి పేరుంది. ఎవరి నుంచో తెలుస్తూనే ఉంది.

మిత్రుడివైపు చూశాను. ప్రియమిత్రుడివైపు!

అడగడే! నాకేనా అనీ?! ఇంతకు మునుపులాగ ఎగిరి అందుకోడే?

నా అంతరాంతరాల్లో భారమేఘాలు కదుల్తున్న అలజడి!

కవరులోంచి బైటికి తీశాను.

తెల్లకాగితం.

మడత తీస్తూంటే ముత్యాల్లాంటి గుండ్రటి అక్షరాలు.

చదవాలా, వద్దా అని సందిగ్ధపడ్తూనే చదవటం ప్రారంభించాను.

• • •

ప్రియమిత్రమా!

క్షేమంగా ఉన్నారా అక్కడ?

నాకేదోగాని అలజడిగా, ఆందోళనగా, అనుమానంగా...!

మీకేమీ కాలేదుగదా?

అర్ధరాత్రిపూట భయంకరమైన పీడకల వచ్చింది. ఉలికిపాటుతో లేచి కూర్చున్నాను. ముచ్చెమటలతో వణికిపోతూ దీపం పెద్దది చేశాను. మంచినీళ్ళు త్రాగినా గుండెదడ తగ్గలేదు. మీరు గుర్తొచ్చీ, కల గుర్తొచ్చీ భయపడుతూ ఆ ఒంటరి చీకట్లో మోకాళ్ళలో తలదాచుకునీ, ఏడుస్తూండిపోయాను. దుఃఖాన్ని బిగపట్టుకుంటూ నాన్నగారికి విన్పించకుండా నిశ్శబ్దంగా రోధించాను. ఎంత భయంకరమైన కల! ఎవరో వికృతాకారులు అస్పష్టంగా కన్పిస్తూ, మీ ఛాతిని చీలుస్తూ, గుండెని బైటికిలాగి బలంగా పీకుతూంటే,... మీరు భరించలేని బాధతో విలవిలలాడ్తూ, కొట్టుకుంటూ, అరుస్తూ...! ఎంత అశుభం!

కన్నీళ్ళు తుడుచుకుంటూ లేచివెళ్ళి అమ్మ... విగ్రహం ముందు చేతులు ముకుళించి 'ఆయనకేమీ కాకూడదనీ' ప్రార్థిస్తూ త్రిశూలం మీద రక్తపు ... ద్దాను. అప్పుడు నాకు ధైర్యంగా అన్పించింది. ... నిదానించింది.

వస్తావ్! త్వరలోనే వస్తావ్! వచ్చీ రావటంతోనే నా ... కొస్తావ్! వచ్చీ రాగానే గుండె కత్తుకుంటావ్! '... జరుగలేదు, వెర్రిదాన' అని నవ్వి ఉక్రోషపెడ్తా... ఔను... మీకేమీ కాదు. ఏమీ, కాదు. కావటా... వీల్లేదు.

అయినా, నా పిచ్చిగాని, కలలెక్కడన్నా నిజమ... తాయా? నవ్వుకుంటూ పడుకున్నాను.

నీవు నవ్వుతూ కొనవ్రేలుని చెంపమీద ప్రాకిస్తున్న... భావన!

నిదురరాక అటూ-ఇటూ కదుల్తూంటే- హృదయం మూల్గింది భారంగా, గాఢంగా!

ఏదైనా చదువుదామన్పించింది. శృంగార నైషధం!

ఊహు, లాభంలేదు. చదువుతూంటే పద-పదమూ, వాక్య-వాక్యమూ నీ జ్ఞాపకాన్నే మీ... తోంది. (అదేమిటోగాని మీకు వ్రాసే ఉత్తరంలో నా... తెలియకుండానే అక్కడక్కడా ఏకవచనంలో సంబో... స్తుంటాను! నీక్కావాల్సిందీ అదేకద!)

కావ్యం మూసి డాబామీదికొచ్చాను. చల్లటి గా... హాయిగా తగుల్తూ నా తెల్లటి ఓణీని, ముంగురు... గాల్లోకి లేపుతోంది!

తెల్లటి ఈ వెన్నెల... ఈ ఇసుక మైదానాన్నీ, ఆ సె... యేరునీ, పచ్చని చెట్లనీ, పాలరాతి ఆలయాన్నీ ఆ... ణీయం చేస్తోంది. ఆలయంలోంచి ఎవరో పాడు... న్నారు- ''... జగమేలే పరమాత్మ ఎవరితో మొర... డెనో...''

భూమి కాగితమ్మీదికి ఒలికిన సిరా లాగుంది ... చీకటి! చందమామ మాత్రం వెన్నెలబట్టతో తు... స్తోంది.

నిజంగా, ఈ ఆకాశానికి ఇంత అందాన్ని ... గంధర్వ రాత్రిపూట అరువిస్తుందో కద!

ఈ ఆకాశంలో చుక్కలమల్లే, ఈ ముంగిట్లో మ... లమల్లే మనసునిండా ఆలోచన్లు! ఆ ఆలోచన్లని... నీవే!

ప్రియతమ్! నిన్నెప్పుడు పోగొట్టుకున్నాననీ జ్ఞా... ల్లోంచి... సూర్యుడస్తమించని ఒక సాయంత్రము... తప్పు!

ఇదిగో, అందంగా ఉండే సాయంత్రాలు కూ... అందవిహీనంగా కన్పిస్తున్నాయంటే- అది నీవు ... పోవటం వల్లే! అందుకే- అందానికి అనుభూతి ... గాలన్నా, అనుభూతికి అర్థం తెలియాల... ఏదైనా... నీ సమక్షంలోనే! కాని, నీవున్నప్పుడు ... తక్కువన్పించే ఈ ఇరవైనాలుగ్గంటలు నీవు లేన... చాలా ఎక్కువన్పిస్తాయి. ఏమిటో ఈ విచిత్రం! ... ప్రేమలేఖలే రాకుంటేనా, కాలమే ఆగిపోయే...

నాకు! ఆ కాలభారం ఎక్కువయ్యేకొద్దీ నా చూపు ఎదురుచూస్తూంటుంది.

నీ ప్రేమలేఖల్లో మనసుని మడిచిపెట్టి పంపుతా వనుకుంటాను. కనీసం, దాచేందుకైె మలుద్దా మన్నా మనసొప్పదు! ఆ అక్షరాల్లో నీవుంటావు, ఆ భావాల్లో నీ ప్రేమ ఉంటుంది. ఆప్తమిత్రుడా! నీవు పాడే ప్రేమపాట ఇంకా నా మనసులో విన్పిస్తూనే ఉంది.

నా ప్రేమ ఎంత విశాలమైనదంటే- విశాలమైన ఈ లోకం కూడా చాలా చిన్నదిగా కన్పిస్తూంది.

రేయికి-పగలు, పగటికి-రేయీ, నీకు-నేనూ, నాకు-నీవూ లేకుంటే, ... స్నేహితుడా! లోకం అర్థంలేని ఓ పదం కదా!

ప్రేమ చెరపాలని లోకం తంటాలు పడ్తూంటే, ఉత్తర ధృవాన- నీవూ, దక్షిణ ధృవాన- నేనూ నిల్చొని విశ్వవ్యాప్తమై ప్రపంచమంతా చూస్తూ, పడీ పడీ నవ్వుదామా? ఎందుకంటే, ప్రేమ మనసుమీద పొడిచే పచ్చబొట్టు! చెరిగిపోదు!

లోకానికి ప్రేమ అర్థమవ్వాలంటే ఇంకెన్ని యుగాలు దాటాలో!?

ప్రేమే వచనంగా మారినా, వచనం- ఉత్తరంగా పంపినా, నిర్వచనమే లేని నా ప్రేమ నన్నోచోట నిలవ నీయటంలేదు మిత్రుడా!

ఇంక ఈ యుద్ధం ఎన్నాళ్ళో! ఎన్నాళ్ళకో ఇక నీ రాక! కాని, నా ప్రేమకోసమనీ చంచల మనస్కుడివై రమ్మనను. అంత స్వార్థపడలేను. నేను- 'నే..ను' అనుకున్నప్పుడు కుదించుకుపోయాను. నేను- 'నీవు' అని తెలిశాక విశ్వవ్యాప్తమయ్యాను!

ఈ గాలీ, ఈ కాంతీ, ఈ నేలా, ఈ నింగీ, ఈ పుష్పం, ఈ విశ్వం,.. అన్నీ నువ్వే! ఆ నువ్వే... నేను!

నన్నెలా గెలిచావో, విజయాన్నీ అలా జయించు!

సుభద్రతలో భరతమాత చిర్నవ్వు నవ్వగలిగితే, ఆ చల్లని నీడలో- మనం వధూవరులమవుదాము! అందాకా విరామాన్నివై ఆగకే! ఆగవనీ నాకు తెల్సు! అవిశ్రాంత యోధుడివనీ తెల్సు! హోరాహోరీన శత్రు సేనని తరిమికొట్టీ నీ స్నేహితుల్ని ఆనందంగా ఆలింగనం చేసుకో! ఉత్సాహంతో నీ స్నేహితుల భుజం తట్టు! యుద్ధప్రవేశంలో సైనిక మిత్రులకి బొటనవేలు ఎత్తిచూపించు!

సైనికుడైన ప్రేమికుడా!

నన్ను కాదు యుద్ధంలో 'దేశాన్ని' గుర్తు తెచ్చుకో! నన్ను వరిస్తే- 'భర్త'వవుతావు. యుద్ధాన్ని జయిస్తే- దేశభక్తుడివవుతావు!

నా ప్రేమ నీ దేశభక్తిలో ఆజ్యమవటానికైనా హారతవడానికైనా సిద్ధపడేటంత విశాలమైందే కదా! ఇంక విచారమెందుకు?

విజయమాలతో ఎదురొచ్చే నీకోసం, నేనిలా చిర్నవ్వు మాలతో ఎదురుచూస్తూనే ఉంటాను.

కరిగిపోనా, మిత్రమా, క్రొవ్వత్తినై- వెలిగేందుకు, నీవొచ్చువేళ ఒకవేళ చీకటైతే!



ఇంకేమి చెప్పగలను!!

ఇట్లు,
మీ గులాబీబాల
'మణిమాల'

• • •

ఉత్తరం రెపరెపలాడుతోంది.

చెట్లు ఆక్రోశిస్తూ గాలిపెడ్తున్నాయి.

మంచుపొగ శోకంలా కమ్ముకుంటోంది.

సూర్యుడు మబ్బుల్లోంచి కొద్దిగా వచ్చి, దుఃఖంతో వణికిపోతున్నాడు.

గాలికి ఆ లేఖ జారింది. జారుతూ, జారుతూ క్రిందికి పడింది! మిత్రుని ఛాతీమీద!

మిత్రుడు నవ్వినట్టే ఉన్నాడు, అలిగినట్టే ఉన్నాడు, నిద్ర నటిస్తున్నట్టే ఉన్నాడు!

దూరం నుంచి మరఫిరంగుల మోతలు!

యుద్ధరంగపు హాహాకారాలు!

మరణ ఆర్తరావాలు!

ఎందుకు... ఎందుకూ?

ఎందుకీ యుద్ధాలు? ఎందుకీ ఆధిపత్యాలు? ఎందుకీ సామ్రాజ్య కాంక్షలూ?

మన్ను కొట్టుకుపోయే మనిషీ! ఒక్క ప్రాంతం కాదు, ఒక్క దేశం కాదు. ప్రపంచమంతా నాది! నా ఒక్కడిది కాదు- మనందరిది!

సరిహద్దులొద్దు- సరిహద్దులు దాటటమూ వద్దు!

ప్రహరీలొద్దు- ప్రహరీలు కూల్చటమూ వద్దు!

సైనికులొద్దు- సైనికులు చచ్చే ఈ యుద్ధాలూ వద్దు!

తల్లీ, ప్రేయసీ, భార్యా, పిల్లల ఉసురూ వద్దు!

నిశ్శబ్దంగా మోకాళ్ళలోకి తలదాచుకున్నాను. ఎవరో నా శిరస్సుమీద చేత్తో తట్టుతున్నారు. ఇంకెవరో ఓదారుస్తున్నారు. ఒకరొకరుగా అక్కన్నుంచి వాళ్ళు కదుల్తున్నారు. వాళ్ళ అడుగుల చప్పుడు క్రమక్రమంగా దూరమవుతోంది!

ఒంటరిగా,

ఒక్కన్నే,

వెక్కి.. వెక్కి.. ఏడుస్తున్నాను.

★